మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



# కూకట్ పల్లి నల్ల చెరువులో హైడ్రా కూల్చివేతలు



హైదరాబాద్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 22 : హైదరాబాద్ మహా నగరం లో హైడ్రా మళ్లీ దూకుడు పెంచింది. కొద్దిరోజులగా కూల్చివేత లకు దూరంగా ఉన్న హైడ్రా ఆదివారం మళ్లీ అక్రమ నిర్మాణాల కూల్చివేతల ప్రక్రియను మొదలు పెట్టారు. దీంతో చెరువులు, నాలాలు ఆక్రమించి నిర్మాణాలు చేసినవారి గుండెల్లో దడ మొదలైంది. ఈరోజు ఉదయం కూకట్ పల్లిలోని నల్ల చెరువు ప్రాంతానికి చేరుకున్న హైడ్రా బృందం.. చెరువు భూమిని ఆక్రమించి చేపట్టిన అక్రమణ నిర్మాణా లను కూల్చివేస్తున్నారు.నివాసం ఉన్న భవనాలను మినహా యించి 16 షెడ్లను హైడ్రా కూల్చివేసింది. కూల్చివేతల నేపథ్యంలో భారీగా పోలీసులు అక్కడ మోహరించారు. కూకట్ పల్లి లోని నల్లచెరువు మొత్తం విస్తీర్ణం 27 ఎకరాలు. అయితే, దీనిలో ఎఫ్టీఎల్, బఫర్ జోన్లో ఏడు ఎకరాలు ఆక్రమణకు గురైంది. బఫర్ జోన్లోని నాలుగు ఎకరాల్లో 50కిపైగా పక్కా భవనాలు, అపార్టు మెంట్లు నిర్మించారు. ఎఫ్టీఎల్ లోని మూడు ఎకరాల్లో 25 భవ నాలు, 16 షెడ్లు ఉన్నాయి. ప్రస్తుతం 16షెడ్లను హైడ్రా కూల్చివేసింది. అయితే, ప్రజలు నివాసం ఉండే నిర్మాణా లపై త్వరలో ప్రభుత్వం ఒక ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు తెలు స్తోంది. ప్రభుత్వ నిర్ణయం వెలువడిన తరువాత చెరువు స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన అపార్ట్ మెంట్లు, ఇళ్లపై హైడ్రా కొరడా ఝుళిపించే అవకా శం ఉంది.అదేవిధంగా సంగారెడ్డి జిల్లా పరిధిలోని అక్రమ నిర్మాణాలపైనా హైడ్రా కొరడా ఝుళిపిస్తోంది. జిల్లా పరిధిలోని అమీన్ పూర్ మున్సిపాలిటీ కిష్టారెడ్డి పేట్ పరిధిలోని సర్వే నెం. 164లో అక్రమ నిర్మాణాలను హైడ్రా సిబ్బంది కూల్చివేస్తున్నారు.రెండు రోజుల క్రితం రాష్ట్ర కేబినెట్ భేటీ సమావేశంలో హైడ్రాపై సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నా రు. హైడ్రాకు చట్టబద్ధతతో సర్వ ఆధికారాలు కల్పించా లని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది.ఓఆర్ఆర్ లోపల ఉన్న చెరువులు, కుంటలు, నాలాలతో పాటు వాటి ఎఫ్టీఎల్, బఫర్ జోన్ల పరిర క్షణ అధికారాలన్నీ హైడ్రాకే అప్పగిస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. దీంతో హైడ్రా మరింత దుకుడుగా ముందుకెళుతుంది.

# ముంపు గ్రామానికి 18 కోట్ల నిధులు విడుదల చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం


**– బహిరంగ చర్చకు సిద్ధమా**

**– మాజీ సర్పంచ్ రామిల్ల లావణ్య సనీల్**



ధర్మపురి (మన వెలుగు ) సెప్టెంబర్ 22 : చేగ్యం ముంపు గ్రామ బాధితులకు నష్టపరిహారం అందించింది బిఆర్ఎస్ హయాంలో అని చేగ్యం మాజీ సర్పంచ్ రామిల్ల లావణ్య సనిల్ అన్నారు. ఏ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనులు జరిగాయో అని బహిరంగంగా చర్చకు సిద్ధమని సవాల్ ను విసిరారు. ఆదివారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో నిర్వహించిన బిఆర్ఎస్ నాయకుల మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుత.. జీవో నెంబర్ 40 ద్వారా ఆనాడే ముంపు ప్రాంత ప్రజలకు నష్టపరిహారం అందించామని పేరు మాది ఊరు మీది అన్నట్టు కొప్పుల ఈశ్వర్ మంత్రిగా ఉన్నప్పుడు నిధులు విడుదల చేసిన ఇప్పటి కాంగ్రెస్ నాయకులు అన్ని సోషల్ మీడియాలో కొప్పుల ఈశ్వర్ కొంపముంచాడు ,అడ్లూరి లక్ష్మణ్ ఆదుకున్నాడు అని సోషల్ మీడియాలో వీడియో ప్రచారాలను చేయడం సిగ్గుచేటని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేగ్యం గ్రామంలోని 798 ఇళ్లకు 65 కోట్ల రూపాయల నిధులను విడుదల చేసి భూనిర్వాసితులను ఆదుకున్నామని తెలిపారు. చేగ్యం గ్రామంలోని 135 కుటుంబాలకు నష్టపరిహారం తక్కువ మొత్తంలో అందుతుందని, గ్రామస్థులు అప్పుడు మంత్రిగా ఉన్న కొప్పుల ఈశ్వర్ దగ్గరికి వెళ్తే 135 కుటుంబాలకు రి సర్వే నిర్వహించి అందరికీ సరైన విధంగా నష్టపరిహారం అందేలా జీవోను సాంక్షన్ చేపిచ్చింది కొప్పుల ఈశ్వర్ అని, ఇప్పుడు మీరు ఏమి పనులు చేయలేదని తప్పుడు ప్రచారాలు చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. 2009లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాలకు కూడా నిధులు విడుదల చేయలేని దుస్థితి ఉందని ఇప్పుడు మేము అభివృద్ధి పనులు చేస్తున్నామని చెప్పుకోవడం సిగ్గుచేటుగా ఉందని దుయ్యబట్టారు. జీవో నెంబర్ 14 ప్రకారం భూనిర్వాసితుల నష్టపరిహారంలో ఫారెస్ట్ అధికారులు నష్ట పరిహారంను తరిగించే హక్కు లేదని ఇప్పుడు మాత్రం 58 శాతం డిప్రిసియేషన్ ని ఎలా చేస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూనిర్వాసితులను మోసం చేసే యోచనలో ఉందని చెప్పుకొచ్చారు. భూ నిర్వాసితులకు నష్టం జరిగితే పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసును ముట్టడి చేస్తామని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసురుతూ మీ దగ్గర అన్ని ఆధారాలు ఉంటే బహిరంగ చర్చకు సిద్ధమని.... మీ ప్రభుత్వ హయాంలో చేగ్యం భూ నిర్వాసితులకు న్యాయం జరిగి ఉంటే రాజకీయ సన్యాసం తీసుకుని రాజకీయాలకు దూరంగా ఉంటానని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి మూగల సత్యం ,మాజీ సర్పంచ్ లక్ష్మీ ఎల్లయ్య , కునమళ్ళ లింగయ్య , మెరుగు అశోక్ రాజయ్య పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదును విస్తృతంగా చేపట్టిన కరీంనగర్ వన్ టౌన్ ఇన్చార్జి



కరీంనగర్ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 22 : బిజెపి జాతీయ నాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు ఆదివారం రోజున కరీంనగర్ టౌన్ (1) పరిధిలోని 30 డివిజన్ లలో ఇన్చార్జి , కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టారు. ఆయా డివిజన్ పరిధిలోని బిజెపి ముఖ్య నేతలతో ఇన్చార్జి, కార్పొరేటర్ శ్రీనివాస్ కలిసి మెంబర్షిప్ డ్రైవ్ కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ జన సంఘ్ నుండి ఇప్పటివరకు బిజెపి దేశంలో కొత్త రాజకీయ సంస్కృతిని తీసుకురావడానికి ఎంతో కృషి చేసిందన్నారు. బిజెపి నిరంతరం సామాన్య ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేర్చే దిశగా రాజకీయ ప్రయాణం కొనసాగిస్తుందన్నారు. ముఖ్యంగా ప్రస్తుతం చేపట్టిన సభ్యత్వ డ్రైవ్ కుటుంబ విస్తరణ లాంటిదన్నారు. ప్రజలు బిజెపి పట్ల విశ్వాసంతో ఉన్నారని, అందుకే స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని, నూతన సభ్యత్వాలు పెద్ద మొత్తంలో జరుగుతున్నాయన్నా రు.ఈ కార్యక్రమంలో మీడియా కన్వీనర్ కటకం లోకేష్ మరియు సభ్యత నమోదు కో కోఆర్డినేటర్లు కైలాస నవీన్, బోయిని శ్రీనివాస్, కొమర రవీందర్ రెడ్డి మరియు గాండ్ల నరేష్, వరాల దేవేందర్, శివరాత్రి శేఖర్, కన్నం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 24 న హైదరాబాద్ లో జరిగే భారీ బహిరంగ సభకు రేషన్ డీలర్లు తరలిరావాలి



మెట్ పల్లి ( మన వెలుగు ) సెప్టెంబర్ 22 : తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి రేషన్ డీలర్లు అందరు ఈ నెల 24 న హైదరాబాద్ తరలి రావాలని రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ద్వారా హైదరాబాద్ లోని పటాన్ చెరువు వద్ద జీఎంఆర్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్లతో జరిగే సభకు మండలం లోని డీలర్లు అందరు తరలిరా వాలని అధ్యక్షుడు తేలు శ్రీనివాస్, కార్యదర్శి మ్యాడపు లావణ్య పిలుపునిచ్చారు. డీలర్ల యొక్క సమస్యలపై మంత్రి నేరుగా మాట్లాడి,వాటి పరిష్కారానికై ఈ సమా వేశాన్ని ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ మీనిఫెస్టోలో వారు పొందుపరచిన విధంగా ప్రతి డీలర్ కు ఐదువేల రూపా యల గౌరవ వేతనం మరియు క్వింటాలుకు 300 రూపా యల కమిషన్ పొందేవిధంగా అడుగులు వేయాలని మరియు ఇతర సమస్యలు మంత్రివర్యుల దృష్టికి తీసుకవచ్చి, వాటి పరిష్కారం చేయించుకుందామని కోరారు. మండలంలోని రేషన్ డీలర్లు అందరు ఈ సభకు తరలివచ్చి, మన ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు.

# తమ్ముడి మరణం తట్టుకోలేక అన్న మృతి



జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 22 : తమ్ముడి మరణం తట్టుకోలేక అన్న మృతి చెందిన ఘటన జగిత్యాల జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం పాతగూడ గ్రామానికి రెడ్డిమల్ల నరసయ్య (75) అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందాడు. తమ్ముడి మరణ వార్త విన్న అన్న రెడ్డిమల్ల వెంకటయ్య నాకన్నా ముందే మమ్మల్ని వదిలి పోయావా తమ్ముడు అంటూ మృతదేహం వద్ద రోధించి మనోవేదనకు గురైన రెడ్డిమల్ల వెంకటయ్య ఆదివారం మృతి చెందాడు. ఒక రోజు తేడాతో అన్నద మ్ములిద్దరు మరణించడంతో గ్రామంలో విషాధ చాయలు అలుముకున్నాయి.

# 58 డివిజన్లో స్వచ్ఛత సేవ పై అవగాహన

కరీంనగర్ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 22 : కరీంనగర్ నగరపాలక సంస్థ 58వ డివిజన్ లో స్వచ్ఛతా హి సేవ ప్రోగ్రాంలో భాగంగా ఆదివారం అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, స్థానిక ప్రజల తో మీటింగ్ ఏర్పాటు చేసి పారిశుధ్యం పై ప్రతిజ్ఞ చేయించారు. ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ రాపర్తి విజయ మాట్లాడుతూ... స్వచ్ఛభారత్ నిజం చేసేలా ప్రజలు పునరంకితం కావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పారిశుద్ధ్య కార్యక్రమాల్లో పాలుపంచుకునేలా ప్రజల్ని ప్రోత్సహించేందుకు అక్టోబర్ 2, 2015 న స్వచ్ఛతా సేవను ప్రధాని మోడీ ప్రారంభించా రని తెలిపారు. అపరిశుభ్రత నుంచి ఆరోగ్యభారతాన్ని సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని, ఒంటరిగా ప్రభుత్వం ఈ లక్ష్యాన్ని సాధించలేదని , ఇందుకోసం ప్రజలందరూ సహకరించాలని ఆమె కోరారు.




# యాదగిరిగుట్ట నరసింహస్వామిని దర్శించుకున్న మంత్రులు

యాదాద్రి ( మన వెలుగు ) సెప్టెంబర్ 22 : తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సింహస్వామి వారిని వ్యవసాయ సహకార, చేనేత శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల, సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆదివారం దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ సాంప్రదా యాల ప్రకారం పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ఈవో భాస్కర్ రావ్ స్వామి వారి చిత్ర పటాన్ని అందజేసి లడ్డు ప్రసాదన్ని అందజేశారు.



# బొమ్మకల్ గ్రామాన్ని కరీంనగర్ కార్పొరేషన్ లో కలుపద్దు



కరీంనగర్ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 22 : కరీంనగర్ మండలం బొమ్మకల్ గ్రామాన్ని కరీంనగర్ కార్పొరేషన్ లో కలపాలంటూ ప్రతిపాదనలు పంపిన మంత్రి సిపారసును వెనుకకు తీసుకోవాలని బొమ్మకల్ గ్రామానికి చెందిన సమాజసేవకులు యువకుడు గాలిపెల్లి కుమార్ కోరారు. బొమ్మకల్ గ్రామ ప్రజల పైన అన్ని రకాలుగా పన్నుల రూపంలో బార%శీ% పడుతుందని గ్రామ పంచాయతీ గా వున్నప్పుడు పూర్తి అభివృద్ధి చెందలేదని కార్పొరేషలో విలీనం చేస్తే ఇంకా అభివృద్ధి నోచుకోలెదు. బొమ్మకల్ గ్రామ%శీ% వ్యవసాయ ఆధారిత కుటుంబాలు ఉపాది హామి కూలీలు రైతు కూలీలు ఎక్కువగా ఉన్న ఈ గ్రామాన్ని కార్పోరేషన్ లో విలీనం చేయడం ద్వారా పన్నుల బారం భరించలేము, జీవనోపాధి కోల్పోతా%శీ% అందరి బతుకులు కష్టంగా మారతాయని ఈ నిర్ణయాన్ని ప్రభుత్వ%శీ% ప్రతిపాదన లతోనే ఉ పసంహరించుకోవాలని తెలియచేయడ%శీ% జరిగిందని అన్నారు. మీ ఈ నిర్ణయం గ్రామ ప్రజలందరి మనోభవాన్ని దెబ్బతీసే విధంగా వుంది కావున మా గ్రామ ప్రజలు కోరికలను మనోభావాలను పరిగణలోకి తీసుకుని ఈ కార్పొరేషన్ లో మా గ్రామ విలీన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటారని ఆశిస్తున్నాను.

# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన డంపింగ్ యార్డు



ధర్మపురి ( మన వెలుగు) సెప్టెంబర్ 22 : జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని వెల్గటూర్ మండలం తాళ్ల కొత్తపేట గ్రామంలో డంపింగ్ యార్డ్ మందుబాబులకు అడ్డాగా మారింది. ఈ సందర్భంగా అక్కడి స్థానికులు మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా ఆకతాయిలు రాత్రి సమయంలో డంపింగ్ యార్డ్ లో చేరి మద్యం సేవించి, ఇష్టానుసారంగా మద్యం సీసాలు పగల గొడుతున్నారని తెలిపారు. ఇలా మందు సీసాలు పగల గొట్టడం వల్ల, మూగజీవాలకు, సాదుజంతువులకు ప్రమాదకరంగా మారుతుందని వాపోతున్నారు. దీనిపైన సంబంధిత అధికారులు స్పందించి డంపింగ్ యార్డ్ ను శుభ్రపరిచి, ఆకతాయి పనులను అరికట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# మరోసారి తెరుచుకోనున్న పూరీ జగన్నాధుని రత్న భాండాగారం



ఒడిస్సా ( మన వెలుగు ) సెప్టెంబర్ 22 : ఒడిస్సాలోని పూరీ జగన్నా థుని ఆలయంలోని రత్న బండార్ జులై 14 న తెరిచిన సంగతి పాఠకులకు తెలిసిందే, రెండో విడతగా ఈరోజు పూరీ జగన్నాథ ఆలయంలోని రత్నా భాండాగారం మరోసారి నేడు తెరచుకోనుంది. అందులో ఉన్న నిధి నిక్షేపాలను వెలికితీసేం దుకు..అందులో ఉన్న సంపదను అన్వేషించేం దుకు ఈ రత్నభాండాగా రాన్ని అధికారులు మరో సారి తెరవనున్నారు.ఈ క్రమంలోనే 3 రోజుల పాటు పూరీ రత్నభాండాగా రంలో ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఏఎస్ఐ అధికారులు రెండో విడత సర్వే నిర్వహించను న్నారు. సర్వే సమయంలో భక్తుల దర్శనాలపై ఆంక్షలు విధించనున్నారు.అధికారులు ఒడిశాలోని ప్రసిద్ధ పూరీ జగన్నాథ ఆలయంలో రత్నా భాండాగారాన్ని మరోసారి తెరుచుకోనుంది. ఇప్పటికే కొన్ని నెలల క్రితం పూరీ ఆలయంలో తొలివిడ త సర్వే నిర్వహించారు. తాజాగా రెండో విడత సర్వేను భారత పురావస్తు శాఖ ఏఎస్ఐ అధికారులు ప్రారంభించారు. మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ సర్వే లో భాగంగా ఆదివారం మధ్యాహ్నం ఒకటి నుంచి సాయంత్రం 6 గంటల వరకు దేవతల దర్శనం కోసం వచ్చే భక్తులను నిలిపివేయనున్నారు.ఒడిశా రత్న భాండాగారంలోని నిధి నిక్షేపాలను వెలికితీయడం సంపద అన్వేషణకు ఉద్దేశిం చిన ఈ సర్వే సోమవారం వరకు కొనసాగుతుంది. ఈ సర్వే కారణంగా మూడు రోజుల పాటు ఒడిశా పూరీ ఆలయంలో పలు ఆంక్షలు విధిస్తారు అధికారులు. ఈ మూడు రోజుల పాటు మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 6 గంటల వరకు తోబుట్టు వుల దేవతల దర్శనాన్ని భక్తులకు నిషేధించారు. సర్వేకు భక్తులు సహకరిం చాలని పూర్తి ఆలయ అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ మూడు రోజుల పాటు నిర్వహించనున్న సర్వే సమయంలో పూరీ ఆలయం ప్రధాన ద్వారాల ను మూసివేయనున్నారు. ఆలయ రత్న భాండాగా రంలో ఏదైనా రహస్య గది లేదా సొరంగం ఉన్నాయా లేదా అనే విషయాలను ఈ సర్వే ద్వారా తేల్చనున్నట్లు రత్న భండాగర్ అత్యున్నం త స్థాయి కమిటీ చైర్మన్ జస్టిస్ బిశ్వనాథ్ రాథ తెలిపారు.

# హుజురాబాద్ లో బిజెపి మెంబర్షిప్ డ్రైవ్ చేపట్టిన జిల్లా అధ్యక్షుడు

**– బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది**

**– భారీ ఎత్తున నూతన సభ్యత్వాలు జరుగుతున్నాయి.**

**– బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



కరీంనగర్ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 22 : హుజురాబాద్ పట్టణంలోని 46, 48వ పోలింగ్ బూత్ లలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆదివారం మెంబర్షిప్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా పోలింగ్ బూత్ లలో చేపట్టిన నూతన బిజెపి సభ్యత్వ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మెంబర్షిప్ డ్రైవ్ చేయాలని పార్టీ అధినాయకత్వం నిర్దేశించిందని , జాతీయ పార్టీ పిలుపుమేరకు హుజురాబాద్ పట్టణంలో తన పోలింగ్ బూత్ పరిధిలో మెంబర్షిప్ డ్రైవ్ ను చేపట్టడం జరిగిందన్నారు. పోలింగ్ బూత్ కార్యకర్త నుండి మొదలుకొని జాతీయ స్థాయి నాయకుల వరకు ప్రతి ఒక్కరూ మెంబర్షిప్ డ్రైవ్ లో పాల్గొని , వారి పరిధిలోని పోలింగ్ బూత్ లలో నూతన సభ్యత్వాలు చేపడు తున్నారని తెలిపారు.జిల్లావ్యాప్తంగా బిజెపి మెంబర్షిప్ డ్రైవ్ విజయవంతంగా కొనసాగుతుందన్నారు. భారీ ఎత్తున నూతన సభ్యత్వాలు జరుగుతున్నాయని, రైతులు, మహిళలు, యువకుల , అన్ని వర్గాల ప్రజల నుండి సభ్యత్వ నమోదు కోసం విశేష స్పందన లభిస్తుందన్నారు. సభ్యత్వ నమోదు ప్రారంభించిన కొద్దిరోజుల్లోనే దేశవ్యాప్తంగా నాలుగు కోట్ల నూతన సభ్యత్వాలు వచ్చాయన్నారు. పార్టీ నిర్దేశించిన 10 కోట్ల సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా పూర్తి అవుతుందనే ఆశాభావం ఉందని, జిల్లాలో కూడా ఆశించిన మేరకు నూతన సభ్యత్వాలను చేపట్టి, రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లాను నెంబర్ వన్ స్థానంలో ఉంచడానికి తగిన కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చసెక్రటరీ నిర్మల, 46 బూత్ అధ్యక్షులు కొండల్ రెడ్డి సభ్యత్వ నమోదు కో కన్వీనర్ లు రాజశేఖర్, శశిధర్, సీనియర్ నాయకులు రమేష్,సమ్మయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్ర ఆవిష్కరణ



జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 22 : జగిత్యాల పట్టణంలోని లోకమాత గాజుల పోచమ్మ తల్లి దేవాలయంలో భవాని భక్త బృందం వారు గత 46 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని కరపత్రాన్ని ఆవిష్కరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ బోగ శ్రావణి. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ...జగిత్యాల పట్టణంలో భవాని భక్తబృందం వారు గత 46 సంవత్స రాలుగా దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తు న్నారు.ఈ భవాని భక్త భక్త బృందాన్ని కీర్తిశేషులు వనమల రాజలింగం గారు స్థాపించి జగిత్యాల పట్టణంలో ఎంతో అంగరంగ వైభవంగా దుర్గా శరన్నవరాత్రు ఉత్సవాలను ప్రారంభించారు ఇప్పటికి కూడా అదే విధంగా వారి కుటుంబ సభ్యులు ఈ ఉత్సవాలను నిర్వహిస్తూ వస్తున్నారు ఈరోజు లోకమాత గాజుల పోచమ్మ తల్లి దేవాలయంలో ఈ సంవత్సరం నిర్వహించే దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని కరపత్రం ఆవిష్కరించడం జరిగింది, ఈ సందర్భంగా ఆ దుర్గాదేవి కృపా కరుణా కటాక్షాలు ఎల్లవేళలా ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, స్థానిక కౌన్సిలర్ ములస్తపు లలిత-మునిందర్, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు ఆకుపత్తిని శ్రీనివాస్, సాంబారి కళావతి, గదాస్ రాజేందర్, గాజుల రాజేందర్, రాగిళ్ల నారాయణ మరియు భవాని భక్త బృందం సభ్యులు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారునికి నివాళులర్పించిన ఐజ అఖిల పక్ష కమిటీ నాయకులు



జోగులాంబ గద్వాల ( మన వెలుగు ) సెప్టెంబర్ 22 : జోగులాంబ గద్వాల్ జిల్లా, ఐజ మండలం, ఎక్లాస్ పురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు వీరభద్రప్ప శనివారం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఆయన మరణ వార్త విన్న ఐజ అఖిల పక్ష కమిటీ నాయకులు గ్రామానికి వెళ్లి నివాళులు అర్పించడం జరిగింది. మలిదశ తెలంగాణ ఉద్యమంలో గ్రామములో, మండలంలో చురకైన కార్యకర్తగా నాయకునిగా పనిచేసిన బద్రి క్యాన్సర్ వ్యాధితో మరణించాడు. సౌమ్యుడు అందరితో కలిసిమెలిసి తిరిగే బద్రి లేకపోవడం తీరనిలోటని వారు పేర్కొన్నారు. మంచి భవిష్యత్తు ఉన్న బద్రి లేకపోవడం సోచనీయమని వారు వాపోయారు. కుటుంబ సభ్యులకు ధైర్యము ఇచ్చి అధైర్య పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట రాములు, కురువ పల్లయ్య, తాహెర్, రంగు మద్దిలేటి, దండోరా ఆంజనేయులు, హనుమంతు జగపతి రెడ్డి, ఠాగూర్ కృష్ణ, కురువ వీరేష్,ఏక్లాస్ పురం ఆంజనేయులు, కురువ చిన్న తిమ్మప్ప తట్టే మహేష్, కుత్బుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్ఠించిన చోటే పాలతో 40 అడుగుల మట్టిగణపతికి నిమజ్జనం

వరంగల్ చరిత్రలో తొలిసారి ఏర్పాటు చేసిన 40 అడుగుల భారీ మట్టి గణపతి నిమజ్జనం అత్యంత వైభవంగా జరిగింది. 15రోజులపాటు పూజలు అందుకున్న గణపయ్యను ఐదు వేల లీటర్ల పాలతో నిమజ్జనం చేశారు. ప్రతిష్టించిన ప్రదేశంలోనే ఉత్సవ కమిటీతోపాటు వేదమంత్రోచ్చరణల మధ్య గణనాథుడ్ని కరిగించారు. వరంగల్ ఎల్లమ్మబజార్‌లో ఏర్పాటు చేసిన నిమజ్జన కార్యక్రమానికి భక్తులు పెద్దయెత్తున తరలివచ్చారు. గణపయ్యను కరిగించగా వచ్చిన మట్టిని భక్తులకు అందజేస్తారు. 15 రోజుల్లో ఏడు లక్షల మంది భక్తులు మట్టి గణపతిని దర్శించుకున్నట్లు ఉత్సవ కమిటీ ప్రకటించింది. నిమజ్జనోత్సవానికి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు వరంగల్ భక్తులు. అయితే నిమజ్జనం నీళ్లను కాలువలోకి మళ్లించడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక.. వరంగల్‌లో 40అడుగుల మట్టి గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు దాదాపు 70 రోజులపాటు శ్రమించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన గణేశ్ వద్ద ఏకంగా 365 కిలోల లడ్డూను నైవేద్యంగా సమర్పించారు. తాజాగా నిర్వహించిన వేలం పాటలో ఈ భారీ లడ్డూ 2 లక్షల 26 వేల 116 రూపాయలు పలికింది.

# ప్రభుత్వానికి శరీరం ఇస్తానంటూ మొర..!



కరీంనగర్ జిల్లా కేంద్రం లోని హౌజింగ్ బోర్డు కాలనీకి చెందిన కట్ల శ్రీనివాస్ పదిహేడు ఏళ్ళ వరకు చాలా చురుకుగా ఉన్నాడు. అంతేకాకుండా మంచి అర్టిస్ట్. ఉన్నత చదువులు చదువు కోవాలనే లక్ష్యం తో ముందుకు సాగుతున్నాడు%ౌ%ఈ క్రమంలో ఓ రోజు తీవ్రమైన జ్వరం వచ్చింది. వివిధ అసుపత్రులలో ట్రీట్మెంట్ తీసుకున్నాడు..హైదరాబాదులో జరిపిన పరిక్షలలో కండరాల క్షీణిత వ్యాధిగా గుర్తించారు. రోజురోజుకి వయస్సు పెరిగినా కొద్దీ శరీరంలోమార్పులు జరిగాయి. ఇరవై ఐదేళ్లు వచ్చేసరికి అతను మంచం మీద నుండి లేవలేని పరిస్థితి ఏర్పడింది. ఈ వ్యాధికి ఇప్పటికి సరైన మందులు లేవంటున్నారు వైద్యులు. ఇలాంటి వ్యాధి ఐదు లక్షలలో ఒకరికి అత్యంత అరుదుగా సోకుతుందని చెప్పారు. ఇప్పటి వరకు యోగా, ప్రాణాయామంతో శరీరాన్ని కాపాడుకుంటూ వస్తున్నానంటూ శ్రీనివాస్ వాపోతున్నాడు. తనలాగ మరోకరు బాధపడకూడదనే ఒక నిర్ణయానికి వచ్చానంటున్నాడు భాధితుడు. ఈ వ్యాధి నయం కావాడానికి తన శరీరాన్ని పరిశోధనల కో సం వాడుకొవాలని కోరుతున్నాడు. ఇలాంటి వ్యాధితో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్యం అందక చిన్న వయసులోనే మృతి చెందిన వారి ఉదంతాలు కూడా ఉన్నాయి. శరీరం లో ఏ అవయవం కూడా పనిచెయ్యదు. నీళ్ళు తాగిన, ఆహారం తీసుకున్న ఎవరో ఒకరూ సహాయం చెయాల్సిందే. ఇన్ని కష్టాలని అనుభవిస్తూ శ్రీనివాస్ పోరాటం చేస్తున్నాడు. అయితే, శ్రీనివాస్ బాధ చూసిన ఓ మహిళ నాలుగేళ్ల క్రితం తనను పెళ్ళి చేసుకుందని చెప్పాడు. అతని పాలన ప్రస్తుతం ఆ మహిళ చూసుకుంటుంది. అనారోగ్యం తో బాధ పడుతున్న విషయం తెలిసి కూడ ఈ మహిళ పెళ్ళి చేసుకోవడం అందరినీ ఆశ్వర్యానికి గురిచేసింది. మరోవైపు వైద్య రంగంలో ఆధునిక మార్పులు వస్తున్న ఇలాంటి వ్యాధులు ఎందుకు నయం కావడం లేదన్న చర్చ సాగుతుంది..ఈ క్రమంలోనే శ్రీనివాస్ ముందుకు వచ్చి తన శరీరం పైన ప్రయోగాలు చేసుకోవచ్చని చెబుతున్నాడు. గతంలో చనిపోవాలని నిర్ణయించుకున్న, ఇప్పుడు మాత్రం ఈ వ్యాధి సంగతి ఎంటో తెల్చుకోవడానికి సిద్దంగా ఉన్నట్లు ధైర్యంగా చెబుతున్నాడు శ్రీనివాస్..అంతేకాకుండా ఇలాంటి వ్యాధిగ్రస్తులకి భరోసా కల్పిస్తూ వారికి కీలక సూచనలు చేస్తున్నాడు..

# ఆదివారమూ ఆగని 'హైడ్రా'.. కొనసాగుతున్న అక్రమ నిర్మాణాల కూల్చివేత!

అక్రమ నిర్మాణాలపై నాన్‌స్టాప్‌గా దూసుకెళ్తోంది హైదరాబాద్ డిసాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ అలియాస్ హైడ్రా. హైదరాబాద్‌లో ఆడా,ఈడా అనే తేడా లేకుండా%ౌ% ఎక్కడ కబ్జా కనిపించినా హై స్పీడుతో కదంతొక్కుతున్న హైడ్రా.. తాజాగా మరోసారి జూలు విదిల్చింది. హైడ్రా ఆదేశాలతో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పలు ఏరియాల్లో కూల్చివేతలు చేపట్టారు. కూకట్‌పల్లి, అమీన్‌పూర్ ఏరియాల్లో కబ్జానిర్మాణాలపై ఫోకస్ పెట్టింది హైడ్రా. కూకట్‌పల్లి నల్లచెరువులోని 66, 67, 68, 69 సర్వే నెంబర్లలో అనుమతులు లేకుండా నిర్మించిన 16 షెడ్లను కూల్చేసింది. ఇప్పటికే ఆయా నిర్మాణాల యజమానులకు నోటీసులు ఇచ్చిన హైడ్రా%ౌ% ఉదయాన్నే బుల్డోజర్స్, ప్రొక్లెయినర్స్‌తో సహా స్పాట్‌కు చేరుకుంది. చెరువును కబ్జా చేసి కట్టిన%ౌ% మొత్తం 16 కమర్షియల్ షెడ్లు, ప్రహారి గోడలను కూల్చివేసింది. కూకట్‌పల్లి నల్లచెరువు పరిధిలో 4 ఎకరాల స్థలాన్ని స్వాధీనం చేసుకుంది హైడ్రా. సంగారెడ్డి జిల్లాకు, హైదరాబాద్‌కు వారధిలా ఉండే అమీన్‌పూర్ మున్సిపాలిటీలోనూ కూల్చివేతలు చేపట్టింది హైడ్రా. అమీన్‌పూర్ మండలం కిష్టారెడ్డిపేటలో సర్వే నెంబర్ 164లో మూడు భవనాలు కూల్చివేసింది. అవి మూడూ భారీ బహుళ అంతస్తు భవనాలే కావడం విశేషం. వాణిజ్య పరంగా వాడుతున్న ఐదు అంతస్తుల భవనాన్ని నేలమట్టం చేసింది. అక్కడ కబ్జాచేసిన ఎకరం ప్రభుత్వం స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. అయితే నివాస గృహాలను కూల్చలేదనీ%ౌ% కేవలం కమర్షియల్ భవనాలనే కూల్చేశామనీ చెప్పారు. పటేల్ గూడలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి కట్టిన నిర్మాణాలన్నీ తొలిగించారు. సర్వే నెం.12/2, 12/3లోని 25 నిర్మాణాల కూల్చివేశారు. పటేల్ గూడలో 3ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. మొత్తం మూడు ప్రాంతాల్లో దాదాపు 8 ఎకరాలు ప్రభుత్వ స్థలం స్వాధీనం చేసుకున్నట్టు హైడ్రా కమిషనర్ తెలిపారు. రెవెన్యూ, నీటిపారుదల, టౌన్ ప్లానింగ్ తో కలిసి కూల్చివేతలు చేపట్టామన్నారు. నీటి వనరుల సంరక్షణ కోసం సంయుక్తంగా కృషి చేస్తున్నామనీ చెప్పారు రంగనాథ్. దూకుడుగా ముందుకెళ్తున్న హైడ్రా%ౌ% తదుపరి టార్గెట్ ఏ ఏరియా అన్నదే ఇప్పుడు సస్పెన్స్‌గా మారింది.



# చిన్నగట్టుపై అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై పోలీసులకు ఫిర్యాదు




జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 22 : జగిత్యాల జిల్లా చిన్నగట్టుపై అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రి శానిటేషన్ సూపర్వైజర్ మరియు కొంతమంది సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని హిందూ సేన సమితి సభ్యులు శనివారం జగిత్యాల రూరల్ సిఐకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా హిందూ సేన సమితి సభ్యులు మాట్లాడుతూ.... హిందువుల ఆరాధ్య ఆలయం ఆంజనేయ స్వామి చిన్నగట్టుపై మధ్య మాంసంలు సేవిస్తూ డీజే పాటలతో ఒళ్ళు మరిచి అసభ్యకరమైన పాటలకు చిందులేస్తు ఆలయ పవిత్రతను దెబ్బతీసేలా ప్రవర్తించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జగిత్యాల రూరల్ సిఐ కి ఫిర్యాదు చేసినట్లు హిందూ సేన సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లె సాయి గణేష్, పల్లపు అంజి, కుర్మ రాజేందర్,బొల్లం అజయ్, అబ్బాడి సోమేశ్వర్, శ్రీకాంత్, ఉమ్మడి శ్రీనివాస్, శ్రీకాంత్, కుంచెపు అజయ్,బుర్ర వేణు, జక్కుల శేఖర్, సిద్ధం కిషోర్, తీర్పురం సాయి తదితరులు పాల్గొన్నారు.

# సీబీఐ అధికారి పేరుతో ఫోన్ కాల్.. ఆ తండ్రి చేశాడంటే..?

"నేను సీబీఐ అధికారిని, మీ అమ్మాయిని డ్రగ్స్ కేసులో అరెస్ట్ చేశాం" అంటూ ఓ వ్యక్తికి వాట్సాప్ ద్వారా కాల్ చేశాడు.. ఫోన్ కాల్ అందుకున్న వ్యక్తి పక్కనే కుమార్తె ఉండడంతో అప్రమత్తం అయ్యాడు. అతను సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా కాపాడుకున్న ఘటన ఖమ్మం జిల్లాలో వెలుగు చూసింది. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొరట్లగూడెం గ్రామానికి చెందిన గోవిందరావు ఫోన్‌కు వాట్సప్ కాల్ వచ్చింది. ఫోన్ ఎత్తిన అతనికి ఓ వ్యక్తి సీబీఐ అధికారిగా పరిచయం చేసుకుని, మీ కుమార్తె బ్యాగ్‌లో డ్రగ్స్ దొరకింది. ఆమెను అరెస్ట్ చేశామని తెలిపాడు. అయితే అదే సమయంలో కుమార్తె గోవిందరావు పక్కనే ఉండడంతో వచ్చిన ఫోన్ కాల్ ఎవరిదో ఇట్టే పసిగట్టాడు. సైబర్ నేరగాళ్లు ఇలా చేస్తున్నారనే అనుమానం తో ఫోన్ కట్ చేసి, తనకు తెలిసిన వారికి ఫోన్ చేసి చెప్పడంతో ఫోన్ హ్యాక్ అయిందనే అనుమానం వ్యక్తం చేశారు. దీంతో అప్రమత్తమైన గోవిందరావు తన బ్యాంక్ ఖాతాలో ఉన్న నగదును మరో ఖాతాకు మళ్లించాడు. తరుచూ వార్తల్లో వినడం సోషల్ మీడియాలో వస్తున్న వాటిని చూడడం వల్లే తాను అప్రమత్తమయ్యానని గోవిందరావు తెలిపాడు. వెంటనే సంబంధించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. అయితే అప్పటికే కేటుగాళ్లు కాల్ కట్ చేశారు. సైబర్ నేరాలపై గ్రామీణ ప్రాంతాల్లో కూడా అవగాహన కల్పిస్తే ఇలాంటివి జరగవని ఆయన చెపుతున్నాడు.

## నాగార్జున సాగర్ జలాల్లోకి వచ్చి చేరిన వింత జంతువులు.. ఎగబడి చూస్తున్న సందర్శకులు

ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున సాగర్ జలాశయంలో నీటి కుక్కలు సందడి చేస్తున్నాయి. అటు భూమి మీద ఇటు నీటిలో ఉండగలిగే ఉభయ చరాల్లో నీటి కుక్కలు కూడా ఒకటి. అరుదుగా కనిపించే నీటి కుక్కలు నాగార్జున సాగర్ రిజర్వాయర్ లో దర్శనమిచ్చాయి. వాటర్ డాగ్స్ కనిపించడంతో సందర్శకులు పెద్ద ఎత్తున ఫొటోలు, వీడియోల్లో వాటిని బంధించారు సాధారణంగా సముద్ర తీర ప్రాంతాల్లో అరుదుగా కనిపించే వాటర్ డాగ్స్ నల్గొండ జిల్లాలోని నాగార్జున సాగర్ రిజర్వాయర్ లో సందడి చేశాయి. జలాశయంలో నీటి కుక్కలు కలియతిరుగుతూ వీక్షకులకు కనువిందు చేస్తున్నాయి. సాగర్ లోని పైలాన్ కాలనీ లో ఆంధ్ర, తెలంగాణ సరిహద్దు వంతెన సమీపంలో ఆంజనేయస్వామి పుష్కర ఘాట్ వద్ద నీటి కుక్కలు దర్శనమిచ్చాయి. నీటి కుక్కలు కనిపించడంతో సందర్శకులు పెద్ద ఎత్తున ఫొటోలు, వీడియోల్లో వాటిని బంధించారు. కనుమరుగైపోతున్న జాతుల్లో నీటి కుక్కలు కూడా ఒకటి. అటు భూమి మీద ఇటు నీటిలో ఉండగలిగే ఉభయ చరాల్లో నీటి కుక్కలు కూడా ఒకటి. రెండేళ్ళ క్రితం ఒకసారి సాగర్ జలాల్లో నీటి కుక్కలను అటవీ శాఖ అధికారులు గుర్తించారు. అయితే ఆ తర్వాత కాలంలో రిజర్వాయర్ లో అవి కనిపించకుండా పోయాయి. తాజాగా సాగర్ జలాల్లో గతంలో కంటే ఎక్కువ సంఖ్యలోనే నీటి కుక్కలు జీవనం సాగిస్తున్నట్లు గుర్తించారు. ఈ వాటర్ డాగ్స్ చూసేందుకు ముంగిస లాంటి తల, మెడ చూస్తే సీల్ చేప గుర్తొస్తుంది. ఇదో రకమైన క్షీరదం. దీనికి శాస్త్రీయ నామం అట్టర్. పెద్దగా అలికిడి లేని నీటి వనరుల ఉన్న ప్రాంతాల్లో ఇవి ఎక్కువగా సంచరిస్తుంటాయి. ఇవీ సరిసృపాలు.. నీటితో పాటు నేలపైనా ఉండగలవు. అరుదుగా కనిపించే ఈ జంతువులు నీటిలో ఉండే చేపలను ఆహారంగా తీసుకుంటాయని జంతు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. నీటికుక్కలకు చెందిన 13 జాతులు, 7 ప్రజాతులు ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్నాయి. అయితే, అంతరించిపోతున్న జంతు జాతుల్లో నీటి కుక్కలు కూడా ఉన్నాయనీ, కొంతకాలంగా వీటి సంఖ్య వేగంగా తగ్గిపోతోందనీ జంతు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రస్తుతం నీటికుక్కల జాతి చాలా వరకు కనుమరుగైందని, కొన్ని మాత్రమే అక్కడక్కడ సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో నీటికుక్కల ఉనికిని అటవీ శాఖ అధికారులు గుర్తించారు. ఇటీవలే ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లా ఉప్పల పాడు పక్షుల కేంద్రంలో నీటికుక్కలను గుర్తించగా తాజాగా నాగార్జున సాగర్ ప్రాజెక్టులో నీటి కుక్కలు దర్శనమిచ్చాయి. అంతరించి పోతున్న అరుదైన జాతి కావటంతో వీటిని సంరక్షించాలని పర్యాటకులు, జంతు ప్రేమికులు కోరుతున్నారు.




# వంటల మాస్టారు కాస్తా ఆటల మాస్టారుగా..!



కృషితో నాస్తి దుర్భిక్షం అన్నారు.. మన పెద్దలు.. ఈ సూక్తిని ఓ యువకుడు నిజం చేశాడు. లక్ష్యం చేరుకోవడానికి ఎన్ని ఆటంకాలు ఎదురైనా చలించలేదు. కుటుంబ ఆర్థిక అవసరాల కోసం ఏ పని చేసినా.. లక్ష్యంపై పట్టు సడలకుండా యత్నించి విజయవంతమయ్యాడు. కుటుంబ పోషణ కోసం వంటల మాస్టారుగా పనిచేసి.. నేడు ఆటల మాష్టారయ్యాడు. ఆ ఆటల మాష్టారు ఎవరో తెలుసు కోవాలంటే..ఈ స్టోరీ చదవాల్సిందే..! సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం వెంకేపల్లి గ్రామానికి చెందిన శనిగల శ్రీనివాస్ ది.. నిరుపేద కుటుంబం. తల్లిదండ్రులు కూలీనాలితో ఉన్నత విద్యబుద్దులు నేర్పించారు. వారి ప్రోత్సాహంతో డిగ్రీ 2003లో, బీఈడీ 2006లో సూర్యాపేటలో పూర్తి చేశాడు. 2013లోసిద్దిపేట జిల్లా దుబ్బాకలో బీపీడీ చదివాడు. శ్రీనివాస్‌కు భార్య రాణి, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ పోషణ కష్టంగా మారింది. 2006, 2008, 2012, 2017లో నాలుగు పర్యాయాలు ఉపాధ్యాయ ఎంపిక పరీక్ష (డీఎస్సీ)లో పాల్గొన్నా ఎంపిక కాలేదు. దీంతో ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయుడిగా, ప్రభుత్వ పాఠశాలలో విద్యా వాలంటీర్‌గా పనిచేసిన శ్రీనివాస్, వేతనాలు సకాలంలో ఇవ్వకపోవడంతో కుటుంబం గడవటం కష్టంగా మారింది. సరదాగా చేసిన వంట కుటుంబానికి జీవనాధారంగా మారింది. ఐదేళ్లుగా గ్రామ చుట్టుపక్కల శుభకార్యాలకు వంటలు చేస్తూ వంట మాస్టారుగా మంచి పేరుతెచ్చుకున్నాడు. ఓ వైపు వంట మాస్టారుగా పని చేస్తూనే.. మరో వైపు ప్రభుత్వ ఉద్యోగం కోసం శ్రమిస్తూనే ఉన్నాడు. 2017లో గురుకుల పీఈటీ ఉద్యోగ నియామక పరీక్షలు నిర్వహించగా ప్రతిభ చాటాడు. కోర్టు కేసులతో నిలిచిపోయిన నియామక ప్రక్రియ నాలుగు రోజుల క్రితం రెండో జాబితాను వెల్లడించారు. ఇందులో అర్హత సాధించిన శ్రీనివాస్, వంట మాస్టారు కాస్తా ఆటల మాస్టారు ఉద్యోగానికి ఎంపిక అయ్యాడు. ఉన్నత చదువులు చదివి.. ఉద్యోగం రాక చిన్నచిన్న పనులు చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తుంటే పొరుగువారు అవహేళన చేసేవారని, అయినా బాధ పడకుండా లక్ష్యం కోసం దీక్షతో ముందుకు సాగితే అది మనకు చేరువ అవుతుందని శ్రీనివాస్ వివరించారు. శ్రీనివాస్.. నిరుద్యోగ యువతకు ఆదర్శంగా నిలిచాడని చెప్పవచ్చు..!

## ఆమె తీపి జ్ఞాపకాలు మరిచిపోలేక ఏం చేశారో తెలుసా?



తెలంగాణలో ఓ వ్యక్తి.. భార్యను దేవతగా భావిస్తున్నారు.. ఆమెను నిత్యం స్మరించుకుంటున్నారు. అంతే కాదు. భార్య విగ్రహాన్ని నిర్మించారు. నిర్మించడమే కాదు. నిత్యం పూజలు చేస్తున్నారు. భార్య బతికి ఉండగానే. ఆమె విగ్రహం తోపాటు ఆయన విగ్రహాన్ని నిర్మించారు. ఇతడు దేవాలయంగా తీర్చిదిద్ది పూజలు చేస్తున్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం తొగర్రాయి గ్రామానికి చెందిన జొంగోని ముత్తయ్య 30 సంవత్సరాల క్రితం భార్యాభర్తలు ఇద్దరు బతికుండగానే విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నారు. ఇతని భార్య లక్ష్మి 14 సంవత్సరాల క్రితం చనిపోయింది. అప్పటి నుండి భార్య లక్ష్మి విగ్రహానికి నిత్య పూజలు చేస్తున్నాడు. ముత్తయ్య చిన్నతనంలోనే తన తల్లిదండ్రులు వీరయ్య, రాజవ్వ చనిపోవడంతో ఖననం చేయాలంటే, గుంట భూమి కూడా లేకపోవడంతో ఆ కష్టం తన పిల్లలకు రావద్దు అన్న ఉద్దేశంతో ముత్తయ్య ఈ పనికి పూనుకున్నట్లు తెలిపారు. ముత్తయ్య తన పొలం వద్ద బతికుండగానే భార్యాభర్తల ఇద్దరి విగ్రహాలను నిర్మించుకున్నారు. వాటి ముందు సమాధి కోసం స్థలాన్ని కూడా ఏర్పాటు చేసుకున్నాడు. ఈ విగ్రహాల దగ్గర.. శివ లింగం కూడా ఏర్పాటు చేశాడు. ఆమె విగ్రహానికి దేవుడు కంటే ఎక్కువ పూజలు చేస్తారు. ఉదయం లేచిన నుంచి రాత్రి వరకు ఇక్కడే గడుపుతాడు.. ఉదయం విగ్రహాన్ని శుభ్రం చేస్తాడు. తరువాత పువ్వు లతో అలంకరణ చేస్తాడు. మధ్యాహ్నం ఇక్కడే భోజనం చేస్తారు. ఆమె వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు హాజరువుతారు. రోజంతా. ఇక్కడే గడుపుతారు. ముత్తయ్య కు భార్య పై ఉన్న ప్రేమ చూసి చాలా మంది ఆనందపడుతున్నారు. ఈ విగ్రహాలను చూడటానికి చుట్టూ పక్కల వారు వస్తు ఉంటారు.

# అసలు విషయం తెలిస్తే షాక్ అవ్వాల్సిందే..!



ఆ ఊరులో ఏ గల్లీ చూసినా రక్తపాతమే..! అలా అని ఏ గొడవ జరగలేదు.. ఏ వ్యక్తికి గాయం కాలేదు. కానీ ఊరిలో మాత్రం రక్తం ఏరులై పారింది. ఆ రక్తం మేకలది. ఒకటో రెండో కాదు పదుల సంఖ్యలో మేకల తలలు తెగిపడ్డాయి. కారణం ఆ ఊరు ఊరంతా జ్వరాల బారిన పడటమే..! అవును.. ఇంటికొకరు చొప్పున మంచం పట్టడంతో ఊరికి ఏదో గాలి సోకిందని.. ఊరు బాగుండాలంటే.. జనమంతా ఆయురారోగ్యాలతో ఉండాలంటే పోశమ్మ శాంతి పూజలు చేయాలని ఊరు పెద్దలు నిర్ణయించారు. దీంతో ఊరు ఊరంతా ఒక్కటై సామూహికంగా మేక బలులకు శ్రీకారం చుట్టారు. ఈ ఘటన మంచిర్యాల జిల్లా దండెపల్లి మండలం కన్నెపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. కన్నెపల్లి గ్రామంలో కొత్త ఆచారానికి లేపారు ఆ ఊరి ప్రజలు. ఊరు ఊరంతా విష జ్వరాలతో మంచం పట్టడంతో ఊరికి పీడ పట్టుకుందని.. మంచి జరగాలంటే ఊరు దేవరకు శాంతి పూజలు చేయాలని డిసైడ్ అయ్యారు. అనుకున్నదే తడువుగా ఊరు ఊరంతా ఒక్కటై మేకలను పోచమ్మకు బలి ఇచ్చి శాంతి పూజలు నిర్వహించారు. వర్షకాలం ప్రారంభంలో వాడ పోశమ్మకు ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీగా వస్తున్నా.. ఊరు ఊరంతా కలిసి ఇలా ఒకేసారి బలి కార్యక్రమం చేయడం ఇదే మొదటి సారి అని ఆ ఊరు పెద్దలు తెలిపారు. పండుగ వాతావరణంలా ఇలా మొక్కులు చెల్లించుకుంటే ఊరికి పట్టిన పీడ గాలి పోతోందని.. అంతా ఆయురారోగ్యాలతో ఉంటారని కన్నెపల్లి గ్రామస్తులు తెలిపారు.

# కరీంనగర్‌లో కుక్కల స్వైర విహారం.. తల్లీబిడ్డపై దాడి చేసిన కుక్కలు..



పెంపుడు జంతువు అనుకుంటే.. పిల్లల ప్రాణాలు తోడేస్తున్నాయి కుక్కలు! డేంజర్ డాగ్స్ దడపుట్టిస్తున్నాయి. దొరికినోళ్లను దొరికినట్టు కసితీరా కొరికి చంపేస్తున్నాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు కనిపిస్తే చాలు.. పిచ్చిపట్టినట్టుగా ఎటాక్ చేస్తున్నాయి. అడ్డుకున్న పెద్దలను సైతం వదలడంలేదు. జరిగిన దాడుల్ని చూస్తుంటే.. అసలవి వీధి కుక్కలా.. లేక వేట మృగాలా అనే డౌట్ వస్తోంది. క్రూర మృగాల మాదిరిగా వెంటాడి వేటాడిమరీ దాడులు చేస్తున్నాయి. తాజాగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో వెలుగు చూసిన ఘటన తీవ్ర భయాందోళనలకు గురి చేస్తుంది. కరీంనగర్‌లోని కశ్మీర్‌గడ్డలో ఓ చిన్నారిని వెంట తీసుకుని ఓ మహిళ వీధిలో వెళ్తోంది. వెనుక నుంచి వచ్చిన కుక్కలు చిన్నారిపై దాడి చేశాయి. చిన్నారిరి కాపాడబోయిన తల్లిపైనా కుక్కలు దాడి చేశాయి. శునకాల నుంచి తప్పించుకునే క్రమంలో తల్లీబిడ్డ ఇద్దరూ కింద పడిపోయారు. వీరిని గమనించిన స్థానికులు అప్రమత్తం కావడంతో కుక్కలు అక్కడి నుంచి వెళ్లిపోయాయి. లేదంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చేది. కుక్కల దాడి దృశ్యాలు అక్కడే ఉన్న సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. వీటిని చూస్తుంటే ఒళ్లు గగుర్పాటుకు గురి చేస్తున్నాయి.. కాగా, నెల రోజుల క్రితం కరీంనగర్ విద్యానగర్‌లో ఓ బాలుడిపై కుక్కలు దాడి చేసిన ఘటన మరవకముందే మళ్లీ కశ్మీర్ గడ్డలో మరో ఘటన చోటు చేసుకుంది. కుక్కల బెడదపై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

